



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 11 సెప్టెంబర్ 2023 పేజీలు : 04


# కార్యకర్తలు సహనం కోల్పోవద్దు..

**- అధైర్య పడకండి ధైర్యంగా ఉండండి - కార్యకర్తలకు మనోధైర్యాన్ని నింపిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్..**



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ సహనం కోల్పోవద్దండి, అధైర్య పడకండి ధైర్యంగా ఉండండి మన అధినేత నారా చంద్రబాబునాయుడు త్వరలోనే విడుదల అవుతారని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మీద అక్రమ కేసులు పెట్టి రిమాండ్‌కు తరలించారని ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి త్వరలోనే బయటికి వస్తారన్నారు. సీఎం జగన్‌రెడ్డి పగతోనే అక్రమ కేసులు పెట్టించారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా పసుపు దళపతి నారా చంద్రబాబు నాయుడుని ఏమీ చేయలేరన్నారు. ఇసుక మాఫియా లిక్కర్ మాఫియా భూదందాలు చేసిన గజదొంగ జగన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నప ఉపడు అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌రెడ్డి పాదయాత్రలు దీక్షలు చేసినప్పుడు పోలీసులచే ప్రొటెక్షన్ కల్పించారు. బాబు అభివృద్ధి వైపే అడుగులు వేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌లో ఎన్నో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేల ఉద్యోగాలు కల్పించి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశారన్నారు. అదే తరహాలో అమారావతి రాజధాని కోసం వేల ఎకరాలు ఏర్పాటు చేసి అమరావతిని అభివృద్ధి చే స్తుంటే, సీఎం జగన్‌రెడ్డి కక్షపూరితంగానే రాజధానినిలిపివేసి మూడు రాజధానులు అని ఉన్న రాజధాని నిర్మించలేదు. మూడు రాజధానులు నిర్మించలేదన్నారు. ఈ నాలుగు సంవత్సరాల జగన్‌పాలన సమయమంతా టిడిపి నాయకులపైన అక్రమ కేసులు పెట్టడానికే సరిపోయింది. ఇంకా అభివృద్ధి ఎప్పుడు చేస్తారన్నారు. పగతో చేసిన జగన్ రెడ్డికి పతనం మొదలైంది అన్నారు. ఎంతో దీక్షతో రాజశేఖర్‌రెడ్డి రైతల కోసం ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేశారు. అందుకనే ప్రజలు గుర్తించుకున్నారన్నారు. కానీ సీఎం జగన్‌రెడ్డి అభివృద్ధి వైపు బాటలు వేయకుండా కక్ష పూర్వి తంగా టిడిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం చరిత్ర మీనులుగా పుట్టల్లో నిలిచిపోతారన్నారు. అభివృద్ధి చేస్తే ప్రజలు ఎవరైనా స్వాగతిస్తారన్నారు. 2024 సంవత్సరంలో అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి నారా చంద్ర బాబునాయుడుతోనే సాధ్య మన్నారు.

# నేడు జిల్లా బంద్

- ఆందోళనకు సిద్ధమైన టిడిపి
- 144 సెక్షన్ విధించిన పోలీసు అధికారులు
- మాజీ సీఎం చంద్రబాబు జైలుకు

**అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఏసిబి కోర్టు సంచలన తీర్పు ఇవ్వడంతో టీడీపీ శ్రేణులకు షాక్ తగిలింది. తమ నేత ఈ కేసు నుంచి బయటపడతాడని టీడీపీ నేతల ఆశలకు కోర్టు తీర్పు వమ్ము చేసినట్లైంది. స్కిల్ డెవలప్‌మెంట్ నిధులను దుర్వినియోగం చేశారని అభియోగంపై ఆంధ్రప్రదేశ్ సిఐడి పోలీసులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై కేసు నమోదు చేసి శనివారం తెల్లవారు జామున అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచిన విషయం తెలిసిందే. ఆదివారం విజయవాడలోని ఏసిబి కోర్టులో ఉత్కంఠ భరితంగా సాగిన వాదోప వాదాలతో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబుదును రిమాండ్‌కు పంపుతూ ఏసిబి కోర్టు తీర్పు ఇవ్వడం వైసీపీ శ్రేణుల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటుంటే, టీడీపీ శ్రేణులు డీలాపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడపై రాజకీయ కక్షతో వైసీపీ ప్రభుత్వం కేసులు పెట్టిందని ఆక్రోశం వెల్లగక్కుతూ..సోమవారం ఏపి బంద్‌కు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో బంద్ నిర్వహించేందుకు టీడీపీ నేతలు, కార్యకర్తలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ జిల్లా నియోజకవర్గ నేతలను గృహ నిర్బంధంలో ఉంచేందుకు ముందస్తు అరెస్టులు చేసేందుకు ఒకవైపు పోలీసు యంత్రాంగం యత్నిస్తూ మరోవైపు 144 సెక్షన్ జిల్లా అంతా అమలు చేసేందుకు పోలీసు అధికారులకు ఆదేశాలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులు పెట్టారని ఆందోళనలు చేసేందుకు టీడీపీ నేతలు సన్నాహాలు చేస్తుంటే, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై మొదటి నుంచి ఉన్న అన్ని ఆరోపణలపై విచారణలు సాగాలని వివిధ కేసుల్లో ఉన్న స్టేలను కూడా ఎత్తివేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**చంద్రబాబుకు పాపం పండింది : రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు 14 రోజులు రిమాండ్‌కు పంపుతూ ఏసిబి కోర్టు తీసుకున్న తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పుతో చంద్రబాబు నాయుడు పాపం పండిందని, ఇక టీడీపీ కథ కంచికేనని ఆయన వెల్లడించారు. టిడిపి నేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ఎన్నో అవినీతి అక్రమాలపైన అభియోగాలు, కేసులు ఉన్నాయని, ఆ కేసులన్నింటిలో స్టేలు తెచ్చుకుంటూ కాలం గడిపారన్నారు. తన పదవిని అడ్డం పెట్టుకుని వ్యవస్థలను మేనేజ్ చేసుకుంటూ తన అవినీతిని కప్పి పుచ్చుకుంటూ వచ్చాడని, ఇక నుంచి వ్యవస్థలను మేనేజ్ చేసేందుకు ఉండదన్నారు. అన్ని కేసుల్లో స్టేలు ఎత్తివేసే విధంగా వైసీపీ పోరాడుతుందని ఇక చంద్రబాబునాయుడు జైలు గోడలు మధ్య ఉండే విధంగా వైసీపీ పోరాడుతుందన్నారు. ఇప్పటికైనా యువనాయకుడు లోకేష్ నోటికొచ్చినట్లు మాట్లాడకుండా తమ నోటిని అదుపులో ఉంచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అన్నదాతల కళ్లల్లో ఆనందం చూడటమే సీఎం జగన్ లక్ష్యం

**- ఎమ్మెల్యే డా.పివి.సిద్ధారెడ్డి**



ట్రాక్టర్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.పివి.సిద్ధారెడ్డి

**కదిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

అన్నదాతల కళ్లలో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డా.పివి.సిద్ధారెడ్డి పేర్కొ న్నారు. ఎత్తి పోతల పథకం ద్వారా గాండ్లపెంట మండలా నికి 46 కోట్ల రూపాయలు ప్రభుత్వం చేసిన సందర్భంగా ఆదివారం నల్లచెరువు మండల పరిధిలోని పాలపాటి దిన్నె ఆంజినేయ స్వా మి ఆలయం వద్ద నుంచి గాండ్లపెంట మండలం వరకు ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పాల్గొని ముందుగా ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజ ల అనంతరం ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా గాండ్లపెంట మండల కేంద్రంలో దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం ఎమ్మె ల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా సర్కారు రైతన్నల సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తోందని, అందులో భాగంగానే గాండ్ల పెంట మండలానికి ఎత్తిపోతల పథకం ద్వారా 46 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, హంద్రీనీవా జలాలను కేటాయించి 80 శాతంకు పైగా పనులను పూర్తి చేసి జిల్లాకు నీటిని విడుదల చేసి రైతాంగం వలసలు పోకు ండా అరికట్టారన్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా గతంలో ఇచ్చిన హామీల మేరకు గాండ్ల పెంట మండలానికి వారం రోజుల క్రితం ఎత్తి పోతల పథకానికి అనుమతులు జారీ చేసినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గాండ్ల పెంట మండలంలో తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొనేవారని, జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చెప్పిన మాటకు కట్టుబడి నిధులు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డా.పివి.సిద్ధారెడ్డి

# చంద్రబాబు నిప్పుకాదు తుప్పని రుజువైంది..!

**-వ్యవస్థల్ని ఎంతోకాలం మభ్యపెట్టలేడని తేలింది - ఇది రాజకీయ కక్షకాదని..తప్పుకు శిక్ష తప్పదని చాటినట్లైంది**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

**తాడిపత్రి,సెప్టెంబరు 10,ప్రభాతవార్త**

తమ నాయకుడు నిప్పులాంటి వాడని జబ్బలు చరుచుకునే తెదేపా నాయకులకు చంద్రబాబు తుప్పులాంటివాడని తేలిపోయిందని, ఇది రాజకీయకక్ష అంటూ ప్రజలను మభ్యపెడుతూ వచ్చిన చంద్రబాబుకు తప్పుకు ఎప్పటికైనా శిక్ష తప్పదని చాటినట్లైందని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు స్కిల్ స్కామ్‌లో 14 రోజుల రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఆదివారం ఆయన ప్రభాతవార్తతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. చంద్రబాబు సుదీర్ఘ కాలం పాటు చట్టానికి దొరకకుండా అవినీతికి పాల్పడటంలో స్కిల్డ్ క్రిమినల్ ఆయన ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిని అని గొప్పలు చెప్పుకునే చంద్రబాబునాయుడు రిమాండుకు వెళ్లిన మొదటి మాజీ ముఖ్యమంత్రిగా కూడా రికార్డుల్లోకి ఎక్కారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా వ్యవస్థలను ప్రలోభపెడుతూ,ప్రజలను మభ్యపెడుతూ వచ్చిన చంద్రబాబుకు తీర్పు చెంపపెట్టులా మారిందని ఆయన అన్నారు. రూ. కోట్లు వెచ్చించి అత్యున్నత న్యాయవాదులను పిలిపించి చట్టం నుంచి తప్పించుకోవాలని చూసిన చంద్రబాబుకు విధి ఎప్పటికీ వదలదని తేటతెల్లమైందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు చంద్రబాబు చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావని, వాటన్నింటికి ఇప్పుడు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. ఆ బాబుకు పట్టిన గతే మా తాడిపత్రి బాబాకు కూడా పడుతుందని, అది ఎంతో దూరం లేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడును సీఐడీ అధికారులు అదుపులోకి తీసుకున్న నేపథ్యంలో తాడిపత్రి ప్రజలెవ్వరూ తెదేపా అధినేతకు మద్దతు తెలపలేదంటేనే ప్రజల్లో ఎంత ఏహ్యాభావన ఉందో ఇట్లే అర్థమవుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెదేపా నాయకుడు అచ్చెన్నాయుడు ప్రజా స్పందన కరవవడం పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నట్లు ఆడియో లీక్ అవడం చూస్తుంటే తెదేపా గ్రాఫ్ ఏ స్థాయిలో పడిపోతోందో అర్థమవుతోందని ఆయన అన్నారు. రాయలచెరువులో కొందరు రౌడీషీటర్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు మినహా నియోజకవర్గ వ్యాప్తంగా తెదేపా నాయకులు కూడా నిరసన తెలపకపోవడం చూస్తుంటే ఆ పార్టీ వారికే తమ అధినేత మీద నమ్మకం లేకుండా పోయిందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి వివరించారు. ప్రజల ఆశీస్సులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై నిండుగా ఉన్నందునే ఆ దేవుడు చంద్రబాబుకు సరైన శిక్ష విధించాడని, ఈ సంఘటనతో మహానుభావుడు ఎన్టీఆర్ ఆత్మకూడా శాంతించి ఉంటుందని ఆయన తెలిపారు. ఇక తెదేపాకు ముగింపు దశ ప్రారంభమైందని ఆయన ఎద్దేవా చేశారు.

# చంద్రబాబు కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధం

**- సీఎం జగన్ పైశాచిక ఆనందం కోసమే.. చంద్రబాబు అక్రమ అరెస్టు - వైకాపా శ్రేణులను బట్టలూడదీసి కొడతారు**

**- ఎన్ని కుట్రలు చేసినా అధికారం టీడీపీదే.. - టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**




పోలీస్‌స్టేషన్‌లో కందికుంట వెంకట ప్రసాద్, స్టేషన్ ముందు బైటాయించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

**కదిరి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

నిరంతరం ప్రజల కోసం పరితపించే, ప్రజా నాయకుడు చంద్రబాబుకోసం ప్రాణ తాగ్యాలకైనా సిద్దంగా ఉంటామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యేకందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఆదివారం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం నిరాహార దీక్ష చేపట్టారు. అక్కడకు చేరుకున్న పోలీసులు కందికుంట, టిడిపి శ్రేణులను బలవం తంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమనాయకుడు కందికుంటను విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్టేషన్ బయట బైటాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం స్టేషన్‌లో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. చంద్రబాబును అరెస్టు చేసిన విధానం, అక్రమ కేసులు బనాయించడం పట్ల రాష్ట్రంలోని అన్ని వర్గాలు అసహించుకుంటున్నారని తెలిపారు. అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున రోడ్లపైకి తరలి వచ్చి నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిరాహార దీక్ష కార్యక్రమం చేపడుతూ ఉంటే పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారని ఆరోపించారు. లా అండ్ ఆర్డర్ మెయింటెనెన్స్ కోసమే, లేదంటే సమాజ హితం కోసమే పోలీసులు పని చేయాలని, ప్రతిపక్షాల గొంతును నొక్కడం కోసం అధికార పార్టీ వినియోగించుకుంటోందని వారి రాజకీయ లబ్ది కోసమే పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకున్నారని ఆరోపించారు. వైసీపీ శ్రేణులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, పోలీసు వ్యవస్థను పక్కకు పెట్టి రావాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ప్రజానీకం మీపై తిరగబడటానికి సిద్దంగా ఉన్నారని, బట్టలు ఊడదీసి కొడతారని హెచ్చరించారు. పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని పబ్బం గడుపుతున్నారని, వాస్తవాలన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడుని ఇబ్బంది పెట్టాలి, కలంకిత నాయకునిగా చూపించాలనే వృథా ప్రయాస చేస్తున్నారని విమర్శించారు. ఎన్ని కుట్రలు చేసినా భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. సునామీలో వైకాపా కొట్టుకుపోవడం ఖాయమన్నారు. జగన్ చేసిన అవినీతి అక్రమాలను అందరిపై నెట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. జగన్ కరుడు కట్టిన నేరస్తుడని, ఇతర రాష్ట్రాల ప్రజలకు కూడా తెలుసన్నారు. జాతీయ మీడియాలో ఖతర్నాక్ ఆద్మీ అని చూపించే పరిస్థితిలో జగన్ ఉన్నారని తెలిపారు. అత్యున్నత నాయకత్వ లక్షణాలు ఉన్న చంద్రబాబునాయుడుపై బురద చల్లడం తగదన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు పట్ల సామాన్య ప్రజలు కూడా ముక్కున వేలువేసుకునే అబ్బురపడే పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయన్నారు. ప్రజల ఆలోచన నుంచి విప్లవం రాబోతోందని, ఆ విషయం జగన్ తెలుసుకోవాలని హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల్లో ఉండే ఆగ్రహం పెద్ద ఎత్తున బయటకు వచ్చి వైసీపీకి గట్టిగా బుద్ది చెబుతారని హెచ్చరించారు. ఆగ్రహావేశాల నుంచి వైసీపీ పార్టీ మాడి మసై పోతుందని విమర్శించారు. చంద్రబాబు కోసం ప్రాణాలు అర్పించడానికి కూడా సిద్దంగా ఉన్నామని ఆయన కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో కందికుంటకు టీడీపీ శ్రేణులు జ్యూస్ తాపించి నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్‌బాబు, కృష్ణమోహన్‌నాయుడు, బాబ్‌జాన్, రాజేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ఎవరి చుట్టం కాదు - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

**శింగనమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త**

రాష్ట్రంలో 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా చేసి కోట్ల రూపాయల స్కాంలు చేసి రెండు ఎకరాల స్థాయి మించి వేల కోట్లను మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు సంపాదించాడని, చట్టం ఎవరి చుట్టం కాదని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చంద్రబాబునాయుడు అరెస్టుపై ఆమె పత్రికా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో 371 కోట్లు అడ్డంగా దోచుకుని పూర్తి ఆధారాలతో దొరికిపోయారన్నారు. ముఖ్య మంత్రి హోదాలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని సద్వినియోగపరిచేలా ఉండాలి, కానీ చంద్ర బాబు నాయుడులా ప్రజాధనాన్ని దోచుకోరాదన్నారు. చంద్రబా బు అధికారంలోకి రాగానే ఎన్ని విధాలుగా డబ్బు కూడబెట్టాలో ఆలోచిం చారన్నారు. 2018లో పూణే లో కొన్ని కంపెనీల అక్రమ ఇన్వాయిస్ లతో ఈ స్కాం బయటపడిందని, బిల్లులపై స్టేట్ ఏసిబికి లేఖరాయడం జరిగింద న్నారు. అప్పట్లో చంద్రబాబు ఎందుకు విచారణ వాయిదా వేసుకున్నారని ఆమె ప్రశ్నించారు. 2021లో ఎపిఎస్ఎస్‌డి చైర్మన్‌గా అజయ్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మె ంట్‌లో అక్రమంగా జరిగాయని ఫిర్యాదు చేయ డంతో వాటి ఆధారంగా ఎఫ్ ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. రెండేళ్లుగా సిఐడి లోతు గా దర్యాప్తు చేసి చంద్రబా బుపాత్రపై స్పష్టమైన ఆధారాలు లభ్యమైనందునే అరెస్టు చేసినట్లు ఆమె వివరిం చారు. చంద్రబాబు నాయుడు ఉన్నది లేనట్లు ప్రజలకు భ్రమలు కల్పిస్తున్నారని ఆయన 40 ఏళ్ల అనుభవం నాలెడ్జ్ ఉందని చెప్పుకుంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని విమర్శి ంచారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో వేల కోట్లు అక్రమ సంపాదన పోగుచే సుకున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు బికెఎస్ జడ్పిటిసి నీలం భాస్కర్, ఎంపిపి సునీత, సర్పంచు పార్వతి పాల్గొన్నారు.

# సత్యసాయి జిల్లాలో వెల్లువెత్తిన టిడిపి నేతల నిరసనలు



పుట్టపర్తి ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త ప్రతినిధి:**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు 14 రోజుల పాటు రిమాండ్ విధించిన నేపథ్యంలో శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా తెదేపా శ్రేణుల నుండి తీవ్ర నిరసనలు వెల్లువెత్తాయి. జిల్లాకేంద్రమైన పుట్టపర్తి నందు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నేతలు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. పల్లె రఘునాథ్ రెడ్డి విజయవాడకు బయలుదేరి వెళ్లడంతో ఆర్‌డిఓ కార్యాలయం వద్ద తెదేపా నాయకులు బ్రాహ్మణపల్లి రామాంజినేయులు, ఓబులేసు, చంద్రశేఖర్‌నాయుడు, సాలక్కగారి శ్రీనివాసులు, తదితరులు నిరాహార దీక్ష చేపట్టగా పోలీసులు వారిని అరెస్ట్ చేసి బుక్కపట్నం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కదిరిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, ఎల్ఐసి నరసింహులు, బంగారు షాప్ కృష్ణమూర్తి, సైదాపురం గంగయ్య,కృష్ణమోహన్‌నాయుడుల దీక్షలను పోలీసులు భగ్నం చేశారు. అలాగే పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో జిల్లా ఇన్‌చార్జ్ బి.కె.పార్థసారథి, తన స్వగృహం ముందు కార్యకర్తలతో నిరాహార దీక్షలు చేపట్టగా, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత తన పార్టీకార్యాలయంలో, మాఈజ ఎంపి నిమ్మల కిష్టప్ప గోరంట్లలో నిరాహార దీక్షలు చేపట్టారు. హందూపురం నందు తెదేపా శ్రేణులు ఆందోళనలు చేసేందుకు నిర్ణయించగా పోలీసులు అనుమతించకపోవడంతో పెద్ద సంఖ్యలో అంబేద్కర్ సర్కిల్ చేరుకొని రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. అంబికా లక్ష్మినారాయణ, డి.ఇ.రమేష్, ఆనంద్, అంజనప్ప, దేమాకేతపల్లి అంజినప్ప, ఆర్ఎంఎస్ షఫీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హిందూపురం నియోజకవర్గ పరిధిలోని లేపాక్షి మండలం మైదుగోళంలో చంద్రబాబు అరెస్ట్‌ను నిరశిస్తూ మంజునాథ్ అనే తెదేపా కార్యకర్త సెల్‌టవర్ ఎక్కి నిరసన తెలుపగా, పోలీసులు నచ్చజెప్పి క్రిందకు దించారు. మడకశిర నందు మాజీ జడ్పి ఛైర్మన్, మాజీఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జనసేన నాయకులు శివాజీలు ప్రధాన రహదారిలో రాస్తారోకోకు ప్రయత్నించగా వారిని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో గుండుమల తిప్పేస్వామి తన స్వగృహంలోనే దీక్ష చేపట్టగా, మాజీ ఎమ్మెల్యే ఈరన్న పాఈర్ట కార్యాలయంలో కార్యకర్తలతో కలిసి దీక్ష చేశారు.



హిందూపురంలో నిరసన తెలుపుతున్న తెదేపా నాయకులు

**నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైనచర్యలు**

జిల్లా వ్యాప్తంగా టిడిపి నేతలు రోడ్లపైకి వచ్చి నిరసనలు, ర్యాలీలు, ధర్నాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ దృష్ట్యా తెదేపా వర్గీయులు పోలీస్ యాక్ట్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# భక్తులను అలరించిన మాతృదేవోభవ



**పుట్టపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

భగవంతుడైనా ఒక అమ్మకు కొడుకే అన్న మాతృదేవోభవ సాంస్కృతిక నృత్యనాటిక భక్తుల్ని అలరించింది. భగవాన్ సత్యసాయి బాబా సన్నిధి పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో దేశ విదేశీ, ఏలూరు సత్యసాయి భక్తుల సందడి నెలకొంది. వేలాది మంది భక్తులు భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరుకు చెందిన సత్యసాయి భక్తులు, బాలవికాస్ విద్యార్థులు వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలతో భక్తుల్ని అలరించారు. మాతృదేవోభవ సాంస్కృతిక నృత్యనాటిక ఆద్యాంతం ఆహుతులను అలరించింది. అమ్మప్రేమకు,మమకారానికి ఆసర్వేశ్వరుడు, సాయీశ్వరుడు కూడా దాసోహం కావడం మానవాళికి మార్గదర్శకం అనే ఇతివృత్తాంతంతో కూడిననాటిక ప్రదర్శనలు అద్భుతంగా ప్రదర్శించారు. యుగాలు మారినా, తరాలు మారినా అమ్మను మించిన దైవం లేదని, హృదయాలను హత్తుకునేలా ఏలూరు బాలవికాస్ విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనలు చేసి చూపారు.





# న్యాయం గెలిచింది..ధర్మం నిలబడింది..!

**-కోర్టు తీర్పు చంద్రబాబు అవినీతికి చెంపపెట్టు : ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**



ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

చంద్రబాబు ఒక స్కామ్ మాస్టర్, ఫ్రాడ్‌స్టర్ అని తేలిందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. ఆదివారం ఏసీబీ కోర్టు చంద్రబాబుకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ తీర్పు వెలువరించిన అనంతరం ఆయన స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఏసీబీ కోర్టు తీర్పుతో న్యాయం గెలుస్తుంది..ధర్మం నిలబడుతుందని మరోసారి నిరూపణైందన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు తన చేసిన తప్పులను ఒప్పుకొని న్యాయస్థానానికి సహకరించాలని తద్వారా తనకు పడే శిక్ష కొంతైనా తగ్గుతుందని అన్నారు. రెండెకరాలతో రాజకీయాలను ప్రారంభించిన చంద్రబాబు ఇవాళ లక్ష కోట్లకు ఎదిగాడని, తన పదవులను అడ్డు పెట్టుకొని కోట్లాది రూపాయలు అక్రమంగా సంపాధించారన్నారు. నిజానికి చంద్రబాబు మీద ఎన్ని కేసులు నమోదయ్యాయి, ఎన్నింటిలో ఆయన స్టే తెచ్చుకున్నారు అనేది కూడా ప్రజలు ఆలోచించాలన్నారు. చంద్రబాబు రాజకీయ జీవితమంతా స్కామ్‌ల మయమని ప్రతిచోటా దోపిడి చేశారని అయితే తాను మాత్రం నిప్పులాంటి మనిషినని చెబుతుంటారని ఎద్దేవా చేశారు. ఈ స్కిల్ స్కామ్‌కు ఏం సమాధానం చెబుతారని ఎమ్మెల్సీ ప్రశ్నించారు. ఇన్ని అక్రమాలు చేసినా తనను అక్రమంగా అరెస్టు చేశారంటూ గగ్గోలు పెడుతున్న చంద్రబాబు ప్రజల సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఈ స్థాయిలో ప్రజాధనాన్ని దిగమింగిన వారిని అరెస్టు చేయకుండా అందలం ఎక్కించాలా అని ప్రశ్నించారు. ఓటుకు కోట్లు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు రాత్రికి రాత్రి హైదరాబాద్ నుంచి పారిపోయి వచ్చాడని, ఇక్కడ రాజధాని పేరుతో అంతులేని అవినీతికి పాల్పడ్డాడని వాపోయారు. తవ్వేకొద్ది చంద్రబాబు అవినీతి భాగోతాలు ఒక్కొక్కటి బయటపడుతాయని త్వరలోనే అని ్నంటికీ ఆయన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్‌సిపి నాయకులు

బుక్కపట్నంరూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని మైనారిటీ కాలనీకి చెందిన బొప్పేపల్లి జిక్రియ(54) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. దీంతో సమాచారం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు మృతుడి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మృతుడు కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందాల్సిన అన్ని ప్రయోజనాలను త్వరితగతిన అందేలా చూస్తామని ధైర్యం చేప్పారు. భవిష్యత్తులో పార్టీ అండగా ఉంటుందని హామీ ఇవ్వడంతో పాటు తక్షణ సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీధర్ రెడ్డితో పాటు, సుధాకర్ రెడ్డి, మైనారిటీ మండల కన్వీనర్ ఖాదర్ బాషా, ఎంపిటిసి రత్నాకరం పతాంజలి, నీలూరి ఈశ్వర్, సచివాలయ కన్వీనర్ అమీర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమఫలాలతోపాటు అభివృద్ధికి బాటలు



పత్రికా సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

సంక్షేమఫలాలతోపాటు అభివృద్ధికి బాటలు వేస్తున్నామని వైసీపి మండల కన్వీనర్ బసవరాజు అన్నారు.మండల కేంద్రంలోని స్త్రీశక్తిభవన్‌లో ఆదివారం పత్రికా సమావేశంలో జడ్‌పిటీసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి కన్వీనర్ బసవరాజు కార్యకర్తలతో పత్రికా సమావేశం నిర్వహించారు కన్వీనర్ మాట్లాడుతూ సంక్షేమఫలాలపై వున్న దృష్టి అభివృద్ధిపై లేదన్న ప్రతిపక్షాలకు కౌంటర్ ఇస్తూ నిన్నటిదినం మంత్రి ఉషాశ్రీచరణ్ కళ్యాణదుర్గం నుండి ఐదుకల్లు మీదుగా బ్రహ్మసముద్రంకు బీటిరోడ్డు నిర్మాణంకు 3.5 కోట్లతో భూమిపూజ చేసి బ్రహ్మసముద్రం ప్రజలు మంత్రిపై పెట్టుకొన్న నమ్మకాన్ని నిలబెట్టుకొనిందని అన్నారు.దశాబ్దాలుగా పార్టీలు పాలించినా పట్టిచుకొని ప్రతిపక్షాలు అధికారం వచ్చిన నాలుగు సంవత్సరాలలోనే రోడ్డు నిర్మాణంకు భూమిపూజ చేశామని, బీటీపికి సాగునీరు అందించే కార్యక్రమంకు భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందించామని తెదేపా ప్రభుత్వం రైతుల భూముల్లో కాలువలు తవ్వి రైతులకు పరిహారం అందించకుండ అటు భూమి సాగుకు పనికిరాకుండా చేస్తే రైతులకు న్యాయంచేసినది అభివృద్ధికి బాటలుకాదా అని అన్నారు.ప్రజలకు అత్యంత ప్రభుత్వ సేవలు అందాలన్న ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చి పంచాయితీకి ప్రభుత్వ భవనాలు నిర్మాణంకొరకు కోట్లలో కర్చుచేస్తున్నా ప్రతిపక్షాలకు కనపడదా అని అన్నారు.గడపగడపకు వైసీపి కార్యక్రమం ద్వారా ప్రతి పంచాయితీకి 20 లక్షల నిధులు పంజూరు చేసి గ్రామాభివృద్ధి చేస్తున్నామని అన్నారు అభివృద్ధి అంటే మాటల్లో చెప్పేదికాదని చెప్పాక చేసి చూపించగల నాయకుడు మా జగన్‌అని అన్నారు.తెదేపా ప్రభుత్వం హయాంలో సంక్షేమఫలాలు ప్రజలకు అందాలంటే ప్రజల తిప్పలు ఎవరికి తెలియనివని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలబండ్ల చంద్రశేఖర్,రైతుసంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, జిన్నామల్లికార్జున,డీలర్ తిమ్మారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడు గవిమఠం భూముల కౌలుకు బహిరంగ వేలం



ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఉరవకొండ గవిమఠ సంస్థానానికి చెందిన కర్నాటకలోని వివిధ గ్రామాల పరిధిలోని 23.48 ఎకరాల భూములను 3 సంవత్సరాల కాలపరిమితికి కౌలుకు ఇవ్వడానికిగాను నేడు ఉరవకొండ గవిమఠ సంస్థానంలోని దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ కార్యాలయ ఆవరణంలో బహిరంగ వేలం జరుగనుంది. మఠం సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. కర్నాటక రాష్ట్రం బళ్లారి తాలుకా చేళ్లగుర్కి గ్రామంలోని సర్వే నంబర్ 114బి.ఎలోని 19.05 ఎకరాల మెట్ట భూమి, రూపనగుడి (హొబళి)లోని 4.48 ఎకరాల భూమిని వేలం వేయనున్నారు. 2వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని, వేలం ముగిసిన వెంటనే హెచ్చు పాటదారుడు డిపాజిట్ పోను పాడిన మొత్తం పూర్తిగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. కౌలు కాలంలో సంభవించే అతివృష్టి, అనావృష్టి, ఎట్టి మానవాతీత కష్టములకు మఠం బాధ్యత వహించదని, కౌలు మధ్య కాలంలో ప్రభుత్వం కౌలు భూమిని అమ్ముటకు ఉత్తర్వులు జారీ చేస్తే కౌలు భూమిని అమ్మడానికి మఠం అధికారులకు పూర్తిగా అధికారం ఉంటుందని నిబంధనల్లో పొందుపర్చారు.

# 30 క్వింటాళ్ల బియ్యం..ముగ్గురు అరెస్టు

బెలుగుప్ప, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో శ్రీరంగ పురం గేటు దగ్గర 30 క్వింటాళ్ల బియ్యం, ముగ్గురుని ఎస్ఐ రామకృష్ణయ్య అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. గత కొన్ని రోజుల నుంచి బియ్యం తరలిస్తున్నారని సమాచారం ఇవ్వడంతో రాత్రి 11 గంటలకు శ్రీరంగపురం గేటు వద్ద కాపుగాచి మినీ బొలెరో వాహనాన్ని పట్టుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జగన్‌కు ప్రతీకార వాంఛ ముఖ్యం

**- జగన్‌పిచ్చి పరాకాష్టకు నిదర్శనం చంద్రబాబు అరెస్టు**

**- సామూహిక నిరసన దీక్షలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**



మాట్లాడుతున్న సవిత

పెనుకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధి కంటే జగన్‌కు ప్రతీకారవాంఛ ముఖ్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా సామూహిక నిరాహార దీక్షలు తన కార్యాలయంలో ఆదివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలుగు ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన గొప్ప వ్యక్తి చంద్రబాబు అన్నారు. దేశంలో ఏ ఒక్కరినీ అడిగినా చంద్రబాబు దార్శనికత గురించి చెబుతారన్నారు. జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాడని చంద్రబాబుని 16 నిమిషాలైనా జైల్లో పెట్టాలన్నదిజగన్ ఆశ అన్నారు. రాజకీయ కక్షతోనే ప్రతిపక్ష పార్టీలను, నాయకులను ఇబ్బంది పెట్టడమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం అన్నారు. ఉద్దేశపూర్వకంగా చంద్రబాబు మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన జగన్ మోహన్‌రెడ్డికి ఈ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు సాగనంపే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

# చంద్రబాబును విడుదలకై నిరాహారదీక్ష



సమావేశంలో మాట్లాడు తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత, మచ్చలేని నాయకుడు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడుపై రాజకీయ కక్ష సాధింపు ధోరణితోనే మరక అంటించే యత్నానికి జగన్‌రెడ్డి సర్కారు పూనుకుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ఆరోపించారు. బాబును భేషరతుగా విడుదల చేయాలని కోరుతూ అధిష్టానం పిలుపు మేర గుండుమల ఆదివారం బాలాజీ నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కూడి సామూహిక నిరాహార దీక్ష చేపట్టారు. తొలుత పట్టణంలోని ఎన్‌టిఆర్ కూడలిలో దీక్షలు చేపట్టాలని టిడిపి భావించిన నేపథ్యంలో శాంతి భద్రతలులోపిస్తాయని భావించిన పోలీస్ యంత్రాంగం ముందస్తుగా గుండుమల తిప్పేస్వామిని వేకువ జాము నుండే గృహ నిర్బంధం చేశారు. దీంతో గుండుమల తన నివాస సమీపంలో ఉంటున్న పార్టీ కార్యాలయం ముందే నల్ల బ్యాడ్జీ, కండువా ధరించి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ వెంటనే విడుదల చేయాలని సామూహిక నిరాహార దీక్షకు పూనుకున్నారు. ఈ సామూహిక నిరాహార దీక్షకు మడకశిర నియోజకవర్గ జనసేన నాయకులు మద్దతునిస్తూ సంఘీభావం తెలిపారు. నిరశన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివాస్‌మూర్తి, టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గురుమూర్తి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి, కె.ఎస్.పల్లి సురేష్, జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ, పట్టణ అధ్యక్షుడు మనోహర్, గ్రామీణ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, కౌన్సిలర్ ఉమాశంకర్, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగరాజు, జనసేన కన్వీనర్ శివాజీ, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు ప్రధాన కార్యదర్శిలు, మాజీ ఎంపిపిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, అనుబంధం సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సైకోలకు శునకానందమే

**- తెదేపా నాయకులు కురుబ కృష్ణమూర్తి**

పెనుకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



నారా చంద్రబాబునాయుడుపై అక్రమ కేసును బనాయించి వైసీపీ సైకోలు శునకానందం పొందుతున్నారని తెలుగుదేశం నాయకులు కురుబ కృష్ణమూర్తి అన్నారు. చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా సామూహిక నిరాహార దీక్షలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం మంత్రి వర్గం ఆమోదించిన తర్వాత కార్యరూపం దాల్చుతుందన్నారు. లండన్‌లో ఉండి నీ తొత్తులతో 2021లో ఫైర్‌లో లేని పేరును చేర్చి చంద్రబాబునాయుడుని ముద్దాయిగా చేర్చడం హాస్యాస్పదమన్నారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. చంద్రబాబునాయుడుపై పెట్టిన అక్రమ కేసులను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో నీకు తగిన బుద్ది చెబుతారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులను తక్కువ అంచనా వేయొద్దని ఎంతటికైనా తెగిస్తారని తస్మాత్ జాగ్రత్త అంటూ ఆయన హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో ఘోరంగా ఓటమిపాలై జైలు పాలవడం తథ్యమని ఆయన జోష్యం చెప్పారు.

# ఫుట్‌బాల్ పోటీల్లో మడకశిర ఘన విజయం



ఫుట్బాల్ క్రీడా పోటీల్లో విజయం సాధించిన మడకశిర జట్టు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

పట్టణంలోని జూనియర్ కాలేజ్ ఆవరణంలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి అండర్ లెవెన్ ఫుట్‌బాల్ పోటీల్లో పరిగి మడకశిర ఫుట్‌బాల్ జట్లు తెలపగా పరిగి జట్టుపై మడకశిర జట్టు 3-1 గోల్స్‌తో విజయవం సాధించింది. ఈ క్రీడా పోటీలను న్యాయవాది త్రీలోక్ ప్రారంభించారు. సీనియర్ క్రికెట్ ప్లేయర్ సాయినాథ్, డాక్టర్ రవిశంకర్, నరసింహమూర్తి, నవీద్‌లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథోత్సవం



బొమ్మనహాళ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని నేమకల్లు గ్రామంలో వెలిసిన ఆంజినేయస్వామి ఆలయం వద్ద 40 అడుగుల రథోత్సవంపై స్వామిమూల విరాట్‌ను ఆశీనులను చేసి గ్రామ పురవీధుల గుండా ఆదివారం మేళతాళాలు, భజంత్రీలు టపాకాయల మోతతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అధికారి నరసింహారెడ్డి కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు. కర్ణాటక, ఆంధ్ర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులు స్వామిని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులయ్యారు. స్వామికి భక్తులు మొక్కలు చెల్లించి స్వామి ఊరేగింపును తిలకించారు. సాయంత్రం 5 గంటలకు బ్రహ్మోత్సవం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు సర్పంచు పరమేశ్వర, ఆలయ పెద్దలు, గ్రామ పెద్దలు తెలిపారు.

# దేశానికి సేవలు అందిస్తున్న ఆర్మీ కృషి అనన్యనీయం



సమావేసం మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త

దేశానికి విశేష సేవలు అందిస్తున్న ఆర్మీ యొక్క కృషి అనన్యనీయమని, రుణం తీర్చుకోలేనిదని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామారెడ్డి తెలిపారు.ఈ సంద ర్భంగా ఆదివారం ఎల్సీ కేపురంలో గల ఎక్స్ ఆర్మీ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. తదుపరి ఆర్మీవారితో సన్నిహితంగా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంకోసం ప్రాణాలు త్యాగం చేసి ఆర్మీవారు రక్షిస్తున్నారని అటువంటి ఆర్మీల సమస్యలను పరిష్కరించుటలో నా వంతుగా నా కృషి చేసి ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ కమ్యూ నిటి హాల్ నిర్మాణాలకు కూడా తాఉ తనవంతుగా ఆర్థిక సమాయాన్ని అందిస్తానని హామి ఇచ్చారు.నేడే ఆర్మీ వారు చలిని ఎండను తట్టుకోని తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశాన్ని రక్షిస్తున్నారని అటువంటి ఆర్మీ ఉద్యోగులకు ప్రతి ఒక్కరూ గౌరవమర్యాదలు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేడా పురం వెంకటేశులు, ఇన్‌చార్జ్‌లు చాంద్ భాషా, బాలిరెడ్డి, ధర్మవరం ఎక్స్ ఆర్మీ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షులు రామిరెడ్డి, అర్గనైజర్ మహేష్, కార్యదర్శి శివ శంకర్, కోశాధికారి నిగభూషణం,వైస్ ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి,గౌరవ అధ్యక్షులు పెద్దిరెడ్డి, హిందూపురం, మడకశిర,కదిరి ప్రాంతాల నుండి ఆర్మీ అసోసియేషన్ అధ్యక్షులు కూడా పాల్గొన్నారు.

# కూచిపూడి 5వ వార్షికోత్సవ వేడుకలు



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త

పట్టణంలో కళాజ్యోతి సర్కిల్‌లో రోటరీ క్లబ్ నందు కూచిపూడి గురువు ఎస్.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఐదవ కూచిపూడి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ కూచిపూడి నృత్య సంప్రదాయాన్ని కళాభిమానులకు భరతనాట్యం చెంతన కూచిపూడికి దీటైన స్థానాన్ని సంపాదించుకున్నారు.కూచిపూడి నాట్యంలో నృత్యనాటికలను ప్రదర్శించి వాటికి విశేష పేరు ప్రఖ్యాతలు మరచిపోలేనివని గుర్తుచేశారు. ధర్మవరం పట్టణంలో నా శిష్యురాలు అయినటువంటి కీర్తన కూచిపూడిలో ఆంధ్ర రాష్ట్రంలో పలుచోట్ల కూచిపూడి నృత్యప్రదర్శనలో పాల్గొని ఎన్నో అవార్డులను సాధించింద న్నారు.ప్రస్తుతం పదిమంది విద్యార్థులకు కూచిపూడి శిక్షణ ఇవ్వడం గర్వించదగ్గ విషయమ న్నారు.అనంతరం కూచిపూడి ప్రదర్శించిన విద్యార్థులకు మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి,షిల్డ్ సర్టిఫికేట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సోలిగాల వెంకటేశులు,సత్రశాల ప్రసన్నకుమార్,కళ్యాణ్ చక్రవర్తి, దేవిశ్రీప్రసాద్, నామ రాజా విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు అదుపులో



పోలీసుల అదుపులో టిడిపి నాయకులు దృశ్యం

అమరాపురం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహమూర్తి,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ మండల కన్వీనర్ గణేష్,రాష్ట్ర వాల్మీకి సాధికారిక సమితి సభ్యుడు మంజునాథ్‌లను ఆదివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ముఖ్యంగా నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరిగే నిరవధిక సమ్మెకు వెళతారనే ఉద్దేశంతో వారిని ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచినట్లు నాయకులు పేర్కొన్నారు.మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా వైకాపా ప్రభుత్వం అరెస్టు చేసి రాక్షస పాలనను రాష్ట్రంలో కొనసాగిస్తున్నారని భవిష్యత్తులో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా డా.గేయానంద్

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో



డాక్టర్ గేయానంద్

మాజీ ఎమ్మెల్సీ, ప్రజానాయకుడు డా.గేయానంద్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అనంతపురంకి చెందిన డా.గేయానంద్ ప్రజా సమస్యలపై అనునిత్యం తనదైన శైలిలో స్పందిస్తూ చైతన్యవంతమైన కార్యక్రమాలను సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు తనదైన శైలిలో పోరాటాలు చేస్తున్న డా.గేయానంద్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు రాయలసీమలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాడుతూ వచ్చారు. జనవిజ్ఞాన వేదిక తరుపున కూడా ఎన్నో ఏళ్లుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. రాయలసీమ ప్రాజెక్టుల పరిస్థితులపై ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు గట్టిప్రయత్నం చేశారు. సందర్భం-సమాలోచన పేరుతో వివిధ అంశాలపైన ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు మేధావులతో చర్చా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమస్యలను అధికారులు, ప్రభుత్వం దృష్టికితీసుకొస్తూ వచ్చారు. ఈనేపథ్యంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ గేయానంద్‌ను ఎన్నుకోవడం విశేషం.

# చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా నల్లబ్యాడ్జిలతో నిరసన

నంబులపూలకుంట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:



నిరసన చేస్తున్న టిడిపి నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండల టిడిపి నాయకులు నల్లబ్యాడ్జీలతో ఆది వారం నిరసన కార్య క్రమం చేపట్టారు. నిరసన చేస్తున్న టిడిపి నాయకులను స్థానిక పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి నాయకులు దండే గంగేశ్ఖర్ మాట్లాడుతూ అక్రమంగా అరెస్ట్ చేసిన మా నాయకుడు ఎటువంటి తప్పు చేయలేదని, కడిగిన ముత్యంలా బయటకు వస్తాడన్నారు. ఈ కార్యక్ర మంలో దండే గంగేశ్ఖర్, హనుమంతురెడ్డి, అజ్మతుల్లా,గంగిరెడ్డి, సూర్యశేఖర్‌నాయుడు, మధుసూ ధన్‌రెడ్డి, కృష్ణమాచారి, బిసి సెల్ రవి, ఫయాజ్, గంగాధరనాయుడు, చలపతి నాయుడు, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పనిచేయించుకొని జీతాలివ్వలేదని ప్రశ్నిస్తే అక్రమ కేసు పెడతారా..?!

**-కేసును వెంటనే ఉపసంహరించుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు**

**-విలేఖరుల సమావేశంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎన్.మధుసూదన్ తదితరులు

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

పగలు, రాత్రి అన్న తేడా లేకుండా కష్టపడి పనిచేశాం జీతాలు ఇవ్వండి అన్న పాపానికి ప్రభుత్వం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులపై తప్పుడు కేసులు పెట్టి వేధించడం చాలా దుర్మార్గమైన చర్యని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ వాపోయారు. పట్టణంలోని స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులకు జీతాలు ఇవ్వకుండా వేధిపులకు గురి చేస్తోందని జీతాల కోసం కార్మికులు ప్రతిసారీ సమ్మెలు చేయాల్సి వస్తోందన్నారు. దీంతో ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నా ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు సరైన రీతిలో స్పందించడంలేదన్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు పత్రికా సమావేశాలు పెట్టి కార్మికులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పుకొంటున్నారుగాని క్షేత్రస్థాయిలో మాత్రం కార్మికులకు ఎలాంటి ఉపశమనం కలుగడంలేదన్నారు. స్కీమ్ కాంట్రాక్టర్ల నుండి కోట్లాది రూపాయలు ముడుపుల రూపంలో తీసుకొంటున్న అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులకు కార్మికులకు జీతాలు, ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలన్న ఆలోచన లేకపోయిందని ఎద్దేవా చేశారు. కార్మిక చట్టాలకు అనుగుణంగా జీతాలు కూడా ఇవ్వని ప్రభుత్వం అరకొరగా ఇచ్చే జీతాలను కూడా క్రమం తప్పకుండా ఇవ్వకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కార్మికులు సమ్మెలు చేయాల్సి వస్తోందన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులపై కేసులు పెట్టి ఉద్యమాన్ని అణచివేయాలని చేస్తున్న ఆలోచన సరైంది కాదన్నారు. చేతనైతే స్కీమ్ కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించి వారి ద్వారా ప్రతినెలా క్రమం తప్పకుండా కార్మికులకు జీతాలు అందేలా చూడాలని హితవు పలికారు. ప్రశ్నిస్తే కేసులు పెడతాం, పోరాడితే అరెస్టు చేస్తామని ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కార్మికులపై పెట్టిన కేసులు ఎత్తివేసి వారికి న్యాయంగా రావాల్సిన జీతాలు, ఇతరత్రా సదుపాయాలు కల్పించకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం మండల కార్యదర్శి శీనప్ప, నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కక్షపూరిత ధోరణికు జగన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు..!

**- ఉరవకొండలో టీడీపీ నియోజకవర్గస్థాయి సామూహిక నిరాహార దీక్ష**

**- నల్లకండువాలు, బ్యాడ్జీలతో దీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు**



కొనసాగిన సామూహిక నిరాహార దీక్ష

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న టీడీపీ నాయకులు

కక్షపూరిత ధోరణికు జగన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని తెలుగుదేశం పార్టీ నాయకులు హెచ్చరించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును సీఐడీ పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని మండల తహశీల్దార్ ప్రాంగణంలో ప్రధాన రహదారికి పక్కన నియోజకవర్గస్థాయిలో నిరాహార దీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆదేశాలతో జరిగిన నిరాహార దీక్షలో ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు, కూడేరు, బెలుగుప్ప మండలాల నుండి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నల్లకండువాలు, బ్యాడ్జీలు ధరంచి దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే జగన్ చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో ఇరికించి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడన్నారు. గతంలోనే చంద్రబాబుపై ఎన్నో కేసులు పెట్టారని ఏఒక్క కేసు కూడా నిలువలేదన్నారు. ఇప్పుడు కూడా ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు. నిరాహార దీక్షల సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి సైకో ముఖ్యమంత్రి జగన్‌కు మంచి బుద్ధి ప్రసాధించమని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీధర్‌చౌదరి, జిల్లా ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్రహ్మయ్య, మండల కన్వీనర్లు ఎన్.విజయభాస్కర్, నూతేటి వెంకటేష్, ప్రసాద్, నాయకులు మోపిడి గోవిందు, వి.సు ఒకరత్నమ్మ, మాదినేని రామాంజినేయులు, కె.జె.కుళ్లాయప్ప, సోమశేఖర్‌నాయుడు, పి.రాజేష్, చాబాల ఎర్రిస్వామి, భాస్కర్, శివయ్య, మురళి, మల్లికార్జున, తిప్పయ్య, రాంమోహన్ పాల్గొన్నారు.

# రిమాండ్ విధించడంపై టీడీపీ ఆందోళన

**- ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రధాన రహదారిపై బైటాయింపు**

**- బలవంతంగా అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు**



ఆర్టీసీ బస్టాండ్ ముందు బైటాయించి ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తూ ఏసీబీ కోర్టు తీర్పు వెలువరించిన క్రమంలో ఆదివారం రాత్రి నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆందోళన చేశారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రధాన రహదారిపై బైటాయించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు జగన్ డౌన్‌డౌన్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జగన్ చేస్తున్న కుట్ర రాజకీయాలను రాష్ట్ర ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసీపీకు గట్టి బుద్ధి చెప్పి టీడీపీను గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ శ్రేణుల బైటాయింపు నేపథ్యంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడగా అక్కడికి చేరుకున్న రూరల్ సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి బృందం ఆందోళనకారులను పక్కకు లాగేసి బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా సోమవారం టీడీపీ రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చింది. బంద్‌ను జయప్రదం చేయాలని స్థానిక నాయకులు కోరారు.

